# COMMUNIST PARTY OF INDIA (MARXIST)

# ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


**విజయవాడ,**

**తేది : 27 మార్చి, 2020.**

**శ్రీయుత వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి గారికి,**
గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము,
వెలగపూడి.

**ప్రచురణార్థం:** సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పెనుమల్లి మధు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాం. **– జె.ప్రభాకర్,** ఆఫీస్ కార్యదర్శి

**విషయం : కరోనా ప్రభావం నుండి వ్యవసాయ రంగాన్ని ఆదుకొనుట గురించి...**

**ఆర్యా!**

రాష్ట్రంలో కరోనా ప్రభావం వలన వ్యవసాయ కార్యకలాపాలు దెబ్బతిన్నాయి. నెల్లూరు లాంటి జిల్లాల్లో ఖరీఫ్ వరి ధాన్యం కళ్ళాల్లో అమ్ముడుపోకుండా నిల్వలు ఉన్నాయి. మరో వారం 15 రోజుల్లో రబీ ధాన్యం కూడా మార్కెట్‌లోకి వస్తున్నది. ఈ తరుణంలో మార్కెటింగ్‌కి సంబంధించి ప్రభుత్వ సహాయక చర్యలు ముమ్మరం చేయాలి. అసలే ధరలు మందంగా ఉన్న నేపథ్యంలో దీనికి ప్రాధాన్యత ఉన్నది. రైతులు కళ్ళాల్లోనే అమ్ముకునే అలవాటు ఉన్నది. ఇది సాఫీగా సాగకపోతే రైతులు మరింత నష్టపోతారు.

మిర్చి, నువ్వులు, అరటి, ధాన్యం, లాంటి పంటల హార్‌వెస్టింగ్ కార్యకలాపాలు దెబ్బతిన్నాయి. అందువల్ల దిగుబడి కూడా తగ్గిపోయింది. వచ్చిన పంటల్ని మార్కెట్‌లో అమ్ముకోవడం సమస్యగా మరిణమించింది. మిర్చి, పొగాకు కమర్షియల్ క్రాపులు ఇప్పటికే మార్కెట్‌లో కొనుగోలు నిలుపుదల చేశారు. మొక్కజొన్న, అపరాలు హార్‌వెస్టింగ్ ఇబ్బందులకు తోడు ధరలు విపరీతంగా పడిపోయాయి. రాష్ట్రంలో మొక్కజొన్న 4.67 లక్షల ఎకరాల్లో సాగయింది. మరోవారం రోజుల్లో పంట మార్కెట్‌లోకి వస్తున్నది. కరోనా లాక్‌డౌన్ వల్ల మార్కెటింగ్‌కి ఇబ్బంది నెలకొన్నది.

మినుములు క్వింటాలు రూ.5000 కంటే తక్కువగా ప్రయివేటు వ్యాపారస్థులు కొంటున్నారు. అలాగే కందులు, శనగ, మొక్కజొన్నలు, పసుపు, అరటి పంటలు తెగనమ్ముకోవాల్సిన పరిస్థితి నెలకొన్నది. టమాటా, మామిడి, జీడి మామిడి, బత్తాయి క్రమంగా మర్కెట్‌లోకి వస్తున్నాయి. విస్తృతంగా మార్కెట్‌లోకి పంటలను తరలించే అవకాశం లాక్‌డౌన్ వల్ల సాధ్యంకావడం లేదు. ఇది ఊహకు అందని నష్టాలకు దారితీస్తుంది.

ఆటోలు, ట్రాక్టర్లు రవాణాకు విరివిగా అందుబాటులో లేకపోతే నష్టం చాలా హెచ్చుగా ఉంటుంది. అందువల్ల రవాణాకు తగిన చర్యలు చేపట్టాలి. ఏప్రిల్ 1 నుండి ఈ పరిస్థితులు మరింత తీవ్రమవుతాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ అననుకూల పరిస్థితులను ఆసరా చేసుకొని వ్యాపారుస్థులు పంటల ధరలను మరింతగా తగ్గించే అవకాశం ఉన్నది. అప్పులపాలైన రైతులు పెట్టిన పెట్టుబడులు వచ్చే అవకాశం లేదని తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారు. కావున రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టి పంటల్ని మార్కెట్‌లోకి తెచ్చే ప్రయత్నాలు చేయాలి.

కరోనా ప్రభావం పౌల్ట్రీ పరిశ్రమను దెబ్బతీసింది. ఫలితంగా లక్షలాది ఎకరాల్లో వేసిన మొక్కజొన్న పంటకు డిమాండ్ తగ్గి ధర ధారుణంగా పడిపోయింది. ప్రభుత్వమే మొక్కజొన్నను ఎక్కడికక్కడే గిట్టుబాటు ధరకు కొనుగోలు చేయాలి.

రైతుల వద్ద ఉన్న పంటల ఉత్పత్తులను గ్రామ స్థాయిలోనే కొనుగోలు చేసే యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలి. అవసరమైన నిల్వ సౌకర్యాలను ఏర్పాటు చేసి అవసరమైతే పంట హామీతో రైతులకు వడ్డీ లేని రుణ సౌకర్యం కల్పించాలి. కౌలు రైతులకు ప్రత్యేక సహాయం చేయాలి. వ్యవసాయ అప్పులపై మారిటోరియం ప్రకటించాలి. రైతులు, కౌలురైతులు, వ్యవసాయ కూలీలకు ప్రత్యేక ఉద్దీపన పథకం ప్రకటించి రూ.5000లు తక్షణ సాయం అందించాలి. పంటల రవాణాకు సడలించిన ఆంక్షలు అమలు కావాలి. కూలీలు, వలస కూలీలకు కరోనా నుండి ప్రత్యేక రక్షణ కల్పించి వ్యవసాయ పనులు కొనసాగేటట్లు చూడాలి. పశువులకు దానా సరఫరా చేయాలి.

పై అంశాలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

అభివందనములతో...

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి